RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి86 పేజీలు 04 మంగళవారం9 సెప్టెంబర్ 2025

## నీళ్లను వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తుండ్రు



మన సాక్షి గొంతుక డెస్క్ కెటిఆర్ తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేలలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు రుణాలివ్వండి



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తుంది. రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట 30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అన్నారు. ప్రభుత్వ ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని రైతులకు సకాలంలో, పెద్ద ఎత్తున బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు. సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధి కోసం బ్యాంకులు మరింత ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రంలో మొదటి సంవత్సరం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం, ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఖర్చు చేస్తుంది, ఇందిరమ్మ లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం బ్యాంకర్లను కోరారు

## ఎవరొచ్చినా స్వాగతిస్తాం..!

మన సాక్షి గొంతుక డెస్క్ పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ పార్టీలో చేరికలపై కీలక వ్యాఖ్యలు చేశారు.పార్టీ తలుపులు మూసి లేవు, తెరిచే ఉన్నాయి అని ఆమె అన్నారు. అంతేకాదు పార్టీలోకి ఎవరు వచ్చినా స్వాగతిస్తామని చెప్పారు.త్వరలోనే నామినేటెడ్, కార్పొరేషన్ పోస్టులను భర్తీ చేస్తామని మీనాక్షి నటరాజన్ తెలిపారు. పార్టీలో చాలా రోజుల నుండి ఉన్న వారికి 80శాతం అవకాశం ఉంటుందన్నారు. వేరే పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి వచ్చిన వారికి 20శాతం అవకాశం కల్పిస్తామన్నారు.



## వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు....





మన సాక్షి గొంతుక డెస్క్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కామెంట్ చేశారు. బీసీ సంఘాలను కలుపుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఉద్యమ కార్యాచణ రూపొందిస్తామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

## హైదరాబాదుకు నీళ్లు తీసుకొస్తాం

## ఎవరడ్డొచ్చినా ప్రాజెక్టును పూర్తి చేస్తం





మన సాక్షి గొంతుక డెస్క్ గోదావరి జలాలను హైదరాబాద్ కు మల్లన్నసాగర్ నుంచి తీసుకురావడం లేదని.. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తీసుకొస్తామని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి.తాటి చెట్టులా పెరిగినా హరీశ్ రావుకు బుద్ధి పెరగలేదని ఫైర్ అయ్యారు. ఎల్లంపల్లి కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు.గండిపేటలో గోదావరి తాగునీటి పథకానికి సీఎం రేవంత్ం శంకుస్థాపన చేశారు. ఫేజ్ 2,ఫేజ్ 3 పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. హైదరాబాద్ నగర దాహర్తి తీర్చడానికే ఈ ప్రాజెక్ట్ చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాల చొరవ వల్లే హైదరాబాద్ ప్రజల దాహం తీరుతుందని చెప్పారు. ఎవరడ్డొచ్చినా మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. త్వరలో మహారాష్ట్ర సీఎంను కలిసి తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై చర్చిస్తామని చెప్పారు. తుమ్మిడి హట్టి దగ్గర 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కట్టి తీరుతామని.. రంగారెడ్డి,వికారాబాద్, చేవేళ్లకు సాగునీరందిస్తామన్నారు రేవంత్. కలిసి రావాలని..కడుపుల విషయం పెట్టుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ పై కోపం ఉంటే తనతో కొట్లాడాలి కానీ అభివృద్ధికి అడ్డు పడొద్దని సూచించారు రేవంత్.

## సోషల్ మీడియా నిషేధ నిరసనలు



మన సాక్షి గొంతుక డెస్క్ అవినీతికి వ్యతిరేకంగా అనేక మీడియా యాప్‌లపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ నిరసనకారులు వీధుల్లో విధ్వంసం సృష్టించారు. కోపంతో ఉన్న నిరసనకారులు కర్ఫ్యూ ఆంక్షలను ఉల్లంఘించి పార్లమెంటు సమీపంలోని నిషేధిత ప్రాంతంలోకి ప్రవేశించిన తర్వాత నేపాల్ రాజధానిలో సైన్యాన్ని మోహరించారు.

మన సాక్షి గొంతుక

మంగళవారం9 సెప్టెంబర్ 2025




## కూచిపూడి నృత్యకారిణి అవార్డు అందుకున్న శంకర్‌పల్లి యువతి అనూష రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): బ్రిడ్జ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ బెంగళూరులో నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో వికారాబాద్ జిల్లా పరిగి మండలానికి చెందిన అభినయ కూచిపూడి కళానికేతన్ “అకాడమీ కవిత, జావని స్పిరిచ్ గురు, వనిత హరిబాబు ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యకారిణి” అవార్డును గెలుచుకుంది. అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న వారిలో శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన అనూష రెడ్డి, రేణుక, వైష్ణవి, గౌరీ, భరణి తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు పని భద్రత కల్పించాలి






మన //సాక్షి// గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని, సెప్టెంబర్ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సదస్సు జరిగింది ఈ సదస్సు లో డాక్టర్ అపర్ణ ఐఎఫ్ టి యు జాతీయ అధ్యక్షురాలు ప్రారంభోపన్యాసం చేయగా ముఖ్య వక్తగా ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకుడు కర్ణాటక లో ప్రముఖ న్యాయవాది బాలన్ మాట్లాడారు దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, ఔట్సోర్సింగ్ కార్మికులకు పని భద్రత కల్పించాలని, అపాయింట్మెంట్ నుండి రిటైర్డ్ అయ్యే వరకు కూడా పని భద్రత లేదని పర్మనెంట్ కార్మికులు పొందే చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు లేవని వాటికోసం దేశవ్యాప్తంగా దశాబ్దాల తరబడి సమరశీలమైన పోరాటాలు కొనసాగుతున్నాయని అన్నారు, కార్మిక ఉద్యమాల ఎడల పాలక ప్రభుత్వాలు స్పందించడం లేదని నాలుగు లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికులను పెట్టబాడీ దారులకు కట్టు బానిసలుగా చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో కార్మిక వర్గ పోరాటాల తో మాత్రమే మన హక్కులు సౌకర్యాలు వేతనాలు సాధించ బడుతాయనీ అందుకోసం కార్మిక వర్గం బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఐ ఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి, టీ శ్రీనివాస్, జాతీయ నాయకులు ప్రతాప్ (ఒడిస్సా), భారతి జాతీయ నాయకురాలు ఆంధ్రప్రదేశ్, ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వివిధ రంగాల్లో ఐఎఫ్టియు అనుబంధ సంఘాలుగా పనిచేస్తున్న నాయకులు ఏ,వెంకన్న సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బ్రహ్మం వర్కింగ్ ప్రెసిడెంట్, వై గీత, జి నాగయ్య అధ్యక్ష కార్యదర్శులు కేజీబీవీ, దాసు, శివ బాబు అధ్యక్ష కార్యదర్శులు (గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్), పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ప్రసంగించారు. రాష్ట్రం నలుమూలల నుండి వివిధ రంగాల అనుబంధ సంఘాల కార్మికులు 600 మందికి పైగా పాల్గొన్నారు






## వైద్యుల హాజరు పై విజిలెన్స్ విచారణ జరిపించాలి

మన //సాక్షి// గొంతుక //గోదావరిఖని//ఆసుపత్రి కి నూతన సూపరింటెండెంట్ ను నియమించండి మద్దెల దినేష్ అతి పెద్ద ప్రభుత్వ అసుపత్రి లో నిర్వహణను వైద్యాధికారులు గాలికి వదిలేశారని, వివిధ రకాల వ్యాధులతో అసుపత్రి వచ్చే పేషేంట్లకు అందించే వైద్యం కూడా నిర్లక్ష్యం గా అందిస్తూ వారి ప్రాణాలతో ఇక్కడి వైద్యులు చెలగాటమాడుతున్నారని, ప్రజా పాలన అంటే ఇదేనేమో అని ప్రజలు అనుకుంటున్నారని, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ, అధ్యక్షులు మద్దెల దినేష్ ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు అనేక పోరాటాల ఫలికంగా ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం గత ఇరవై సంవత్సరాల క్రితం వంద పడకల ఆసుపత్రిని ఏర్పాబు చేశారని, ఇట్టి అసుపత్రి కి వైద్యం కోసం ఇక్కడి వారు కాకుండా మంథని, చెన్నూరు, మంచిర్యాల, తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు రావడం వల్ల ఆసుపత్రి స్థాయి సరిపోవడం లేదని, పూర్తి స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు దీని పరిధి పెంచాలని పోరాటాలు, ఉద్యమాలు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి స్థాయి నుంచి 350 పడకల స్థాయి కి పెంచి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి వివిధ రకాల వ్యాధులకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం 620 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం అనంతరం, దానికి అనుబంధంగా వంద పడకల ఆసుపత్రి 330 పడకలుగా మార్చి ఇంకా కొన్ని వైద్య విభాగాల ఏర్పాటు కోసం బిల్డింగ్ల నిర్మాణం జరుగుతోందని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేశారని, ఇంకా కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణను వైద్యాధికారులు సరిగా నిర్వహించకుండా హైదరాబాద్ లో ఉంటూ ఇక్కడ హాజరుపడుతూ నిర్వహనను గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు.

## భూనిర్వాస్తులకు భూములు కోల్పోయిన లకు ఉద్యోగాలు ఇయ్యాలి ఎ టి పి సి



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపల్లి రామగుండం 56 సంవత్సరాల కింద ఎన్ టి పి సి పవర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వాళ్లకు ఇంకా కొన్ని ఉద్యోగాలు పెండింగ్ ఉన్నాయి ఆ ఉద్యోగాల కొరకు భూమి నిర్వాసితులు నాన్న తిప్పలు పడుతున్న ఎన్టిపిసి యజమాన్యం మొండి వైఖరి చేస్తుంది ఎన్ టి పి సి ప్రాజెక్టు కింద 17 గ్రామాల నుండి పదివేల 500 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని అప్పుడు అగ్రిమెంట్ ప్రకారము ల్యాండ్ సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్కరికి మా ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన లకు ఇంటికో ఉపాధి అండ్ ఉద్యోగం ఇస్తానని 17 గ్రామాల రెవెన్యూ అధికారుల ప్రకారం భూమిని కోల్పోయిన లకు భూనిర్వాసుల కింద ఉద్యోగం చేయాలని సర్టిఫికెట్లు కూడా ఇచ్చినారు అప్పటినుండి ఇప్పటివరకు ఇంకా కొన్ని ఉద్యోగాలు ఇవ్వాలి కానీ భూ నిర్వాసితులను నాలుగు దశాబ్దాల నుండి ఇప్పటివరకు ఇవ్వడం లేదు ఎన్టీపీసీ సంబంధించిన అధికారులు మా దగ్గర ఉద్యోగాలు లేవని తేల్చి చెప్పేస్తున్నారు భూనిర్వాస్తులు సాయి శక్తుల ఎంపీ ద్వారా ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్ల ద్వారా ఎన్నో మెమోరీలు ఇచ్చుకుంటూ మా పరిస్థితులు దీనంగా ఉన్నాయని మాకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రాధేయపడుతున్నారు కానీ ఎక్కడ కూడా భూ నిర్వాసితులు న్యాయం జరగడం లేదు అని సోమవారం రోజు పెద్ద పల్లి కలెక్టర్ వినిత పత్రం ఇచ్చి.రామగుండం ఎమ్మెల్యే భూములు కోల్పోయిన వాళ్లకు ఉద్యోగాలు గురించి.లెటర్ ప్యాడ్ ద్వారా కలెక్టర్ రాసినాడు న్యాయం చేయమనిఇవ్వాలని కలెక్టర్ సోమవారం భూ నిర్వాసితుల సంఘం కలిసి . అధ్యక్షులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి. అజుముద్దీన్. సభ్యులు .కె.రవీందర్. సమ్మయ్య. రాజయ్య.డి రాజేష్.40 సంవత్సరాల పరిస్థితిని వివరించి. మా బాధలు మా కుటుంబాల పరిస్థితి. దీన పరిస్థితిలో ఉన్నామని చెప్పి చెప్పినారు.కలెక్టర్ నేను ఎన్టిపిసి అధికారులతో మాట్లాడుతాను నాతోటి అయిన సాయం చేస్తాను అని భూనిర్వతల సంఘం వివరించి చెప్పినారు

## తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన గుర్రంపోడ్ లిటిల్ చాంపియన్స్ స్కూల్, విద్యార్థులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఆదివారం నల్గొండ లో జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో చాంపియన్షిప్ -2025 పోటీల్లో లిటిల్ చాంపియన్స్ స్కూల్, గుర్రంపోడ్ విద్యార్థులు సత్తా చాటారు. సబ్ జూనియర్, జూనియర్ కేటగిరీలలో బంగారు, వెండి మరియు కాంస్య పథకాలను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పథకాలను సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ వెంకన్న, కడారి స్వామి, పిఈటీ నరేష్ మాస్టర్ నాగిళ్ల రమేష్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయిలు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 08 సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న పోచమ్మ కమిటి చైర్మెన్ మసర్తి నర్సయ్య, దసర్తి పోసన్న, నగునూరి వెంకన్న నక్క శంకర్ ,ఆది జీవన్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్.ఐ గా పనిచేస్తున్న దత్తాద్రి కి ఇన్స్పెక్టర్ గా పదోన్నతి.

### పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

జగిత్యాల జిల్లాగొల్లపెల్లి మండలం 08 సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జిల్లా పోలీస్ కార్యాలయంలో గల జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డి సి ఆర్ బి) లో సబ్ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన దత్తాద్రి ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన దత్తాద్రి ని ఎస్పీ అభినందించి పదోన్నతి చిహ్నంగా మరొక స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని అన్నారు. లభించిన పదోన్నతి ద్వారా ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించే విధంగా ముందుకు సాగాలని సూచించారు.

## బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు

### చేసిన సీనియర్ టాలీవుడ్ నటుడు సురేష్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం టాలీవుడ్ సీనియర్ నటుడు సురేష్, స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్ లు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు సురేష్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. మరకతలింగాన్ని దర్శించుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.

## 9 తారీకున హనుమకొండలో జరిగే లంబాడ శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి....



మన సాక్షి గొంతుక / తొర్రూర్ సెప్టెంబర్ 8.లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొంతమంది కుట్రలు పన్నుతున్నారని దీన్ని ఎవరు కూడా సహించరని లంబాడీ జేఏసీ పాలకుర్తి నియోజకవర్గ కో కన్వీనర్ మాలోతు సురేష్ బాబు అన్నారు. సోమవారం ఎల్బీ తండా లో లంబాడి జేఏసీ నాయకులు ధరావత్ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9న హనుమకొండ జిల్లాకేంద్రంలో లంబాడీల శాంతిర్యాలీకి ప్రతి ఒక్క లంబాడ బిడ్డ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా లంబాడీలను ఏమి చేయలేరని ఇది కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం కోసమేనని,ఇదంతా కూడా డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే అన్నారు. రాజ్యాంగ బద్ధంగా తెలంగానలో లంబాడీలను షెడ్యుల్ ట్రైబ్స్ గుర్తించి 3మే1978 తేదీని విడుదల చేసిన జీవో నెంబర్ 149 నీ గుర్తు చేసుకోవాలని అన్నారు. రాజ్యాంగంలోని 342 ఆర్టికల్ ప్రకారమే తెలంగాణ ప్రాంతా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని వారు గుర్తు చేశారు.సమావేశంలో బంజారా యువకులు తరుణ్ నాయక్, రాజు నాయక్, నవీన్ నాయక్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 08 సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఇస్రాజుపల్లి గ్రామంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను సోమవారం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, స్థానిక మరియు మండల నాయకులతో కలిసి వారికి అందించడం జరిగింది. గ్రామంలో 20 మంది కి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకుగాను అర్హులైన ప్రజలు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి గారు మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ పురంశెట్టి వెంకటేశం మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ నాయకులు బైరం రవీందర్ ఓర్పుల లచ్చన్న సాన రవీందర్ ఓర్పుల రవి జలిగామ నరేష్ రాజు లింగంపల్లి భూమయ్య అందె సత్యనారాయణ శ్రీరాముల మల్లన్న మరియు తదితరులు పాల్గొన్నారు.




## రైతులు అందరికీయూరియా సకాలంలో పంపిణీ చేస్తారు రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మండలం దెందుకూరు సొసైటీ నందు యూరియా అమ్మకాలను పరిశీలించిన మధిర రూరల్ ఎస్సై లక్ష్మి భార్గవి రైతులతో మాట్లాడుతూ దెందుకూరు సొసైటీ తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నందున యూరియాను తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఎవరైనా తీసుకువెళ్లినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును రైతులందరూ క్యూ పద్ధతులు పాటించి సొసైటీ వారికి సహకరించాలని కోరారు.అలాగే సొసైటీ సీఈఓ నెలకుదుటి వెంకటేశ్వరరావుగారి తో మాట్లాడుతూ రైతు యొక్క ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని యూరియా కట్టలు పంపిణీ చేయవలసిందిగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని చేసి పటిష్టవంతంగా అమలు జరపాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 8 హైదరాబాద్ సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని రూపొందించి సమర్ధవంతంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి 2 లక్షల 70 వేల కోట్లు కేటాయించి సంవత్సరంలో 200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయల కూలీ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు.బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలపైన మరియు మహిళల పైన దాడులు అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు జరిపి వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు 4 వేలకు అలాగే వికలాంగుల పెన్షన్లు 6000 రూపాయలకు పెంచాలని అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని 50 సంవత్సరాలు పైబడిన వ్యవసాయ కార్మికులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ అందించాలని పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్నవారికి పట్టాలు ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 6 లక్షల రూపాయలు మంజూరు చేయాలని అలాగే ప్రమాదవశాత్తు మరణించిన వ్యవసాయ కార్మికులకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో వ్యవసాయ ్మక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం నాయకులు నీలం నాగభద్రం పిల్లి శ్రీనివాస్ కొమ్రరాజు వెంకట్ మాతంగి సైదులు, మొలుగూరి కోటయ్య గండు ధనమ్మ జయసుధ ఎం సాయి వెంకన్న బస్తా వెంకన్న పాల్గొన్నారు.

## పని భారంతో ఏఎన్‌ఎంల ప్రాణాలను తీయొద్దు

### ఆన్లైన్ యాప్‌లు రద్దు చేసి పని ఒత్తిడి తగ్గించాలి   ఏఐటీయూసీ నేతల డిమాండ్




మన సాక్షి గొంతుక.ఖమ్మం, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలపై అధిక పని భారం మోపి వారి ప్రాణాలను హరించవద్దని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్‌ఎంల సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు జయ పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఎన్‌ఎంలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ వైద్యశాఖలో పేపర్‌లెస్ ప్రోగ్రామ్స్ పేరిట మొబైల్ అప్లికేషన్లను బలవంతంగా ఉపయోగించమంటూ ఉద్యోగులను తీవ్ర ఇబ్బందుల పాల్జేస్తున్నారని అన్నారు. ఒక వ్యక్తి స్క్రీనింగ్ చేయడానికి గంట సమయం పడుతుందని, 32 రకాల మొబైల్ యాప్‌లను నింపడం వల్ల 10 నుండి 16 గంటల వరకుశ్రమిస్తున్నారన్నారు.అనారోగ్యంతో ఉన్నా, సెలవుపెట్టుకున్నా ఆన్లైన్ పనులు తప్పనిసరిగా చేయాలంటూ అధికారులు హుకుం జారీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో చాలా మంది ఏఎన్‌ఎంలు బీపీ, షుగర్, బ్రెయిన్ ట్యూమర్, స్పాండెలైటిస్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు.2017%-%18లోనే ఎన్సిడి ప్రోగ్రాం డేటా సమర్పించినా, ఇప్పుడు మళ్లీ కొత్తగా స్క్రీనింగ్ చేయమని అధికారులు ఒత్తిడి తేవడం అన్యాయం అన్నారు. నాణ్యమైన ట్యాబులు, ఇంటర్నెట్ లేక జాప్యం జరిగినా ఏఎన్‌ఎంలపై వేధింపులు జరుగుతున్నాయని విమర్శించారు.ఆన్లైన్ వర్క్ విషయంలో వేధింపులు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఏఐటీయూసీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణ మంజుల, ఇతరులు పాల్గొన్నారు.



### మధు అకాల మరణం కుటుంబానికి తీరని

# లోటు ఆర్యవైశ్య సంఘం




మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం రావినూతల గ్రామ వాస్తవ్యులు ప్రముఖ ఐటిసి సిగరెట్ కంపెనీ డీలర్ చవట మధు అనారోగ్యంతో సోమవారం ఉదయం ఐదు గంటలకు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం మధు భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు.బోనకల్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు మధు భౌతికకాయంపై పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.చెడే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధు మృదుస్వభావి అని, సహాయం చేసే మనస్తత్వం కల మంచి వ్యక్తి అని మధు చిన్న వయసులోనే మనకు దూరం కావడం చాలా విచారించదగ్గ విషయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు.మధుకి నివాళులర్పించిన వారిలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు గుర్రం పూర్ణచంద్రరావు, పల్లపోతుల వెంకట గోపాలరావు, గుర్రం వెంకటేశ్వరరావు,చెన్న సుధీర్,చెన్న సంపత్ కుమార్,చెన్న భాను ప్రకాష్,రంగా సత్యనారాయణ,రంగా జనార్ధన్, బచ్చు వెంకటేశ్వరరావు,సుగ్గల బ్రహ్మం,పబ్బతి బ్రహ్మం,మిరియాల రవి,ఇమ్మిడిశెట్టి నారాయణరావు,తెల్లాకుల శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఘనంగా జర్నలిస్టు దర్శనం శంకర్ జన్మదిన వేడుకలు



షాద్‌నగర్, సెప్టెంబర్ 9(మన సాక్షి గొంతుక)జర్నలిస్టు దర్శనం శంకర్ జన్మదిన వేడుకలు సోమవారం కొత్తూరు మండల కేంద్రంలో సహ పత్రికా మిత్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు శంకర్‌కు శాలువా కప్పి సన్మానించి, స్వీట్లు తినిపించి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టు వృత్తిలో తన కృషి, నిబద్ధతతో సహచరుల మన్ననలు పొందుతున్న శంకర్‌కు భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో నిండిన దీర్ఘాయుష్షు కలగాలని అందరూ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా మాట్లాడుతూ 'దర్శనం శంకర్ జర్నలిజంలో తన కృషితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. నిజాయితీ, అంకితభావం, సహచరుల పట్ల అనురాగం ఆయన ప్రత్యేకత. శంకర్ లాంటి జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వార్తలను అందిస్తారు. ఇలాంటి మిత్రుడితో కలిసి పనిచేయడం గర్వకారణం" అని అన్నారు.అలాగే జన్మదినం జరుపుకున్న జర్నలిస్టు దర్శనం శంకర్ మాట్లాడుతూ "సహచర జర్నలిస్టుల ప్రేమాభిమానాలు నాకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తాయి. ఇంత ప్రేమగా పుట్టినరోజు జరిపినందుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. జర్నలిజం వృత్తి ద్వారా సమాజానికి మరింత సేవ చేసేలా కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాఘవేందర్ గౌడ్, నరేష్, నరసింహారెడ్డి, కరుణప్ప, బాలు, యాదయ్య, ఆంజనేయులు, మహేష్, జగన్, బాలు తదితరులు పాల్గొని శంకర్‌ను అభినందించారు.



### కాంగ్రెస్ పార్టీ నుండి చిలుక రాజిరెడ్డి

# బిఆర్ఎస్ పార్టీలో చేరారు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 08 సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి( గంగాధర మధుసూదన్)పెగడపల్లి మండలం రామభద్రునిపల్లే గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిలుక రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ 420 హామీల నమ్మి మోసపోయామని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై వస్తున్న వ్యతిరేకను, గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేరని సోమవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.

చిలుక రాజిరెడ్డి తో పాటు పల్లె రమ,నాగుల విజయ,పల్లె పద్మ,మెర్గు లలిత,గుర్రం రాజమ్మ,మాజీ సర్పంచ్ ఎద్దు మల్లమ్మ,నెత్తట్ల పర్షరాం, గన్నతుల శ్రీనివాస్, గన్నతుల పర్షరాం బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది



# ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యార్థులను తీర్చిదిద్దాలి

షాద్‌నగర్, సెప్టెంబర్ 9(మన సాక్షి గొంతుక)ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా దిట్టగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర కోశాధికారి పాండురంగయ్య సూచించారు.గత నెలలో పదోన్నతి పొందిన గణిత ఉపాధ్యాయులు జీఎచ్ఎంలుగా బాధ్యతలు స్వీకరించడంతో పాటు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ షాద్‌నగర్ గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాండురంగయ్య మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కూడా ప్రతిభావంతులే. వారిని నమ్మకం కలిగిస్తూ, మార్గనిర్దేశం చేస్తే ప్రైవేట్ విద్యార్థుల కంటే మెరుగ్గా రాణిస్తారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపుతూ, వారిని సమాజానికి ఆదర్శప్రాయులుగా తీర్చిదిద్దాలి" అని సూచించారు.కార్యక్రమంలో ఉన్నత పాఠశాలలలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు రామకృష్ణ, బాల ప్రసాద్, ప్రదీప్ కుమార్, గణేష్ కుమార్, జనార్దన్ రెడ్డిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అలాగే పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడుతూ, వారి సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాబు చంద్, శ్రీశైలం, ప్రకాష్, తిరుపతి రెడ్డి, వరదా రెడ్డి, సురేందర్ రెడ్డి, రామ మహేశ్వర్, నర్సింలు, చంద్రశేఖర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మృతి చెందిన కుటుంబాలను

# పరామర్శించిన



మన సాక్షి గొంతుక / తోరూర్ సెప్టెంబర్ 8. తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలు అదేవిధంగా పట్టణంలోని వివిధ వార్డుల లో ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, పరామర్శించిన వారిలో మొదటగా మండలంలోని చీకటయపాలెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాండవుల బిక్షం, బూర్గుల వెంకటమ్మ అలాగే తొర్రూర్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పేర్ల పుల్లయ్య, శమంతుల వేణు, కంటయపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గోనె చిరంజీవి, చింతలపల్లి గ్రామానికి చెందిన కొండం నరసింహారెడ్డి తండ్రి కొండం వెంకట్ రెడ్డి ఇటీవల మరణించగా ఆయా కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, తొర్రూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ లు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరామ్ సుధీర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కాలు నాయక్, రాయిశెట్టి వెంకన్న, ప్యాక్స్ డైరెక్టర్ జనార్దన్ రాజు, కర్నే నాగరాజు, ధరావత్ జై సింగ్, తూర్పాటి రవి ,పేర్ల జంపా, లేగల వెంకటరెడ్డి, మంగళంపల్లి ఆశయ్య, నిమ్మల శేఖర్,పయ్యావుల రామ్మూర్తి, మహిళా నాయకురాలు కనకపూడి సుచరిత ,తొర్రూర్ బి ఆర్ స్ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి అధ్యక్షునికి మహేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన పారిజాత నర్సింహారెడ్డి

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలానికి చెందిన.. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చికిరింత పారిజాత నర్సింహారెడ్డి.. మాట్లాడుతూ... న్యూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో... తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా టీపిసిసి అధ్యక్షుడు,, ఎమ్మెల్సీ, మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది



### కందుకూర్ లో జరిగే వికలాంగుల చేయూత

# పెన్షన్ దారుల పోరుబాట

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో.. వికలాంగుల మరియు చేత పెన్షన్ దారుల పోరుబాటకు.. మహేశ్వరం మండల కేంద్రం కల్వకోల్ గ్రామం నుంచి మరియు ఆకన్ పల్లి, గట్టుపల్లి, నుండి పెద్ద ఎత్తున మహేశ్వరం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పక్కనే రవి మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు విత్తంతులు వికలాంగులు కందుకూర్ లో జరిగే సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు ఈ యొక్క కార్యక్రమంలో బక్కని సత్తయ్య, కొండని వెంకయ్య, బ్యాగరీ నరసింహ, ఎర్ర లక్ష్మయ్య, బడసు మల్లమ్మ, గూడపు జంగమ్మ, తదితరులు ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది

### బతుకమ్మ కుంటలో ఓపెన్ ఎయిర్

# థియేటర్ నిర్మించండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో ఒపెన్ ఎయిర్ థియేటర్ నిర్మించాలని విజ్ఞప్తి చేస్తూ కవులు కళాకారుల ఐక్యవేదిక తరపున కలక్టర్ కు ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక తరపున జి.వై.గిరి పౌండేషన్ జి.కృష్ణ,అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సొమనర్సింహచారి,శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం జులై మాసంలో ప్రజావాణిలో బతుకమ్మ కుంటలో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణం కోరుతూ 25 కళా సాహితి సంస్థలు సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఈ మధ్యకాలంలో బతుకమ్మకుంటను ప్రజానీకానికి అనుకూలంగా నూతనంగా నిర్మాణాలు చేపట్టుతున్నందుకు దన్యవాదాలు తెలుపుతూ బతుకమ్మ కుంట సుందరీకరణలో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణం చేపట్టి కళా,సాహితి సంస్థల అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహణకు ప్రోత్సాహం అందించాలని కోరారు. కలక్టర్ స్పందిస్తూ స్టేజీ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.

### నెల్లుట్ల రమాదేవి కి కాళోజి

# సాహిత్య పురస్కారం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లాకు చెందిన ప్రముఖ కవయిత్రి ,రచయిత్రి, కాలమిస్ట్,కార్టూనిస్ట్ నెల్లుట్ల రమాదేవికి ప్రతిష్టాత్మక కాళోజీ పురస్కారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల జనగామ కవులు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.రమాదేవి కి తెలుగు విశ్వవిద్యాలయం వారు 'కథ' విభాగంలో "కీర్తి పురస్కారాన్ని" ప్రకటించారు.ఈమె బహుముఖ ప్రజ్ఞాశాలి.ఈమె కథలు,కవిత్వం రాయడమేకాక కార్టూన్ ప్రక్రియలోకూడా ఆమెకు మంచి ప్రవేశం ఉంది.రమణీయం,మనసు భాష,మనసు మనసుకూ మధ్య పుస్తకాలను వెలువరించారు.ఆమె సాహిత్య కృషిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరానికి కాళోజీ పురస్కారం గ్రహీతగా ఎంపిక చేసింది.కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో ప్రఖ్యాత రేడియో గాయనీ గంగరాజు సుశీల దేవి వర్ధంతి సభలో రమాదేవి ప్రసంగం ఎంతగానో అకట్టుకుంది. మహిళగా సామాజిక కట్టుబాట్లను అధిగమించి మహిళా అభ్యున్నతి కోసం, సామాజిక అభివృద్ధి కోసం వారు చేసిన రచనలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.కవులు కళాకారుల ఐక్యవేదిక సంస్థలు జి.వై.గిరి పౌండేషన్ జి.కృష్ణ,కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి,అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సోమనరసింహ చారి,శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయి కిరణ్,కవులు పొట్టబత్తిని భాస్కర్,డాక్టర్ వేముల సదానందం,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,రంగరాజు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# తక్షణమే బడంగ్పేట్ నీటి సమస్యను పరిష్కరించాలి

## ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన బడంగ్పేట్ అధికారులు బీజేపీ తీవ్ర ఆగ్రహం



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ఉన్న అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంక్ రంధ్రం గ్రామ ప్రజల ప్రాణాలను ముప్పులోకి నెట్టింది. పాఠశాల విద్యార్థులు అన్నం తిన్న తర్వాత అదే రంధ్రం నుండి వచ్చిన నీళ్లతో చేతులు, ఎంగిలి ప్లేట్లు కడుగుతున్నారు. ఇదే ట్యాంక్ నీటిని గ్రామ ప్రజలకు తాగునీటిగా సరఫరా చేస్తున్నారు. దీంతో మొత్తం బడంగ్పేట్ ప్రజలకు వ్యాధులు వ్యాపించే తీవ్ర ప్రమాదం తలెత్తుతోంది.ఈ భయంకరమైన పరిస్థితిని ఎంఈఓ, మున్సిపల్ కమిషనర్, డి.ఈ, శానిటేషన్ అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎవరూ పట్టించుకోలేదు. మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా సమస్య పెద్ద ఎత్తున బయటపడినా, అధికారులు కళ్ళుమూసుకుని కూర్చున్నారు. ప్రజల ఆరోగ్యంపై ఇంతటి నిర్లక్ష్యం చూపడం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించడం గౌరవనీయమైన పదవుల్లో కూర్చున్న అధికారులపై మచ్చతెచ్చే వ్యవహారం.ఈ కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. తాత్కాలికంగా బీజేపీ నాయకులు స్వయంగా జాలితో ఆ రంధ్రాన్ని కప్పి మూసివేశారు. ఈ సందర్భంలో రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి మాట్లాడుతూ %-% "ప్రజల ఆరోగ్యంపై ఇలా నిర్లక్ష్యం ప్రదర్శించడం అసహ్యం. అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే బీజేపీ ఊరుకోదు. సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి, పాఠశాల ముందు భారీ స్థాయిలో ధర్నా చేస్తాం" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ స్పష్టంగా హెచ్చరిస్తోంది తక్షణమే బడంగ్పేట్ నీటి సమస్యను పరిష్కరించాలికలుషిత నీటి సరఫరాను ఆపి, ట్యాంక్ రంధ్రాన్ని శాశ్వతంగా మూసివేయాలి ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలిలేకపోతే ప్రజల ప్రాణాలను రక్షించడానికి అవసరమైతే ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తామని బీజేపీ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి మాజీ కార్పొరేటర్ గౌరా రమాదేవి శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ కుంటి భాస్కర్ సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు కార్పొరేషన్ ఉపాధ్యక్షులు అగ్గిసెట్టి సైదులు ప్రవీణ్ గౌడ్ బంగారు సాహిల్ ముదిగొండ అశ్విన్ బంటి తదితరులు పాల్గొన్నారు

## హాలో ముదిరాజ్ చలో కరీంనగర్ సభకు

# ముదిరాజ్ లు తరలి రావాలి



మన సాక్షి గొంతుక న్యూస్/గంగాధర: ముదిరాజ్ కులం వారి హక్కుల సాధన కోసం "హాలో ముదిరాజ్ చలో కరీంనగర్" సభకు ప్రతి ముదిరాజ్ బిడ్డ గ్రామ,గ్రామాల నుండి రావాలని సీనియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య ముదిరాజ్ చెప్పారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ఈ నెల10 వ తేదీన కరీంనగర్ పట్టణంలో జరిగే సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ముదిరాజ్ బిడ్డల పై ఉన్నది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులస్థుల జనాభ లక్షల్లో ఉన్నా ఆర్థిక,రాజకీయ, సామాజిక,ఉద్యోగ రంగాలలో చాలా వెనకబడి ఉన్నారు.గత శాసనసభ ఏన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ ముదిరాజ్ కులస్థులకు ఏన్నో హామీలు ఇచ్చారు.ముదిరాజ్ కులస్థుల చిరకాల వాంఛ బీసీ - డి నుండి %ఎ%- ఎ మార్పుకు కట్టుబడి ఉంటం అన్నారు.తమ ఏన్నికల మానిపేస్టో కూడ కాంగ్రేస్ పార్టీ ముదిరాజ్ కులస్థులకు ఏన్నో హామీలు ఇచ్చారు.గెలిచి తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేరు.రాబోయ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడ ముదిరాజ్ కులస్థులకు ఏక్కవ స్థానాలు కేటాయించాలని కోలకాని భూమయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ,పట్టణ ప్రాంతాల్లో చెరువులు,కుంటలు కబ్జా అవుతున్న రెవెన్యూ, నీటిపారుదల శాఖ వారు కాని పట్టించుకున్న దాఖలు లేదు.కరీంనగర్ లో జరిగే ముదిరాజ్ సభకు వివిధ జిల్లాల ముదిరాజ్ ముఖ్య నాయకులతో పాటు రాష్ట్ర ముదిరాజ్ నాయకులు నీలం మధు ముదిరాజ్ పాల్గొంటారు.కావున ముదిరాజ్ కులస్థులు ఆధిక్యత సంఖ్యలో గ్రామ,గ్రామాల నుండి వచ్చి సభలో పాల్గొనాలని సీనియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య ముదిరాజ్ తెలిపారు.




## "శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో

# సంప్రోక్షణ, అభిషేకాలు"

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :సంపూర్ణ చంద్రగ్రహణ శుద్ధిలో భాగంగా శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశేష అభిషేక, స్నపన,సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ప్రధానార్చకులు మోహనకృష్ణ భార్గవ నేతృత్వంలో తెల్లవారుజామున పుణ్యఃవచనంతో సంప్రోక్షణ జరిపారు.అనంతరం సుప్రభాత సేవతో శ్రీ సీతారామచంద్రస్వామి వారల మూలమూర్తులకు పంచామృత ఫలరస విశేష స్నపన నిర్వహించారు.అనంతరం అలంకరణ,ఆరాధన,అష్టోత్తర శతనామార్చనలు,మహానీరాజనం సేవా కైంకర్యాలు నిర్వహించారు.సోమవారం కూడా కలవడంతో శ్రీ రామనాథ స్వామి వారికి భక్తులు చేతుల మీదుగా రుద్రాభిషేకం జరిపారు.భగవన్నామ స్మరణ,వేదమంత్రాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో సంప్రోక్షణ పూజా క్రతువులు జరిపారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమాల్లో దేవాలయ గౌరవాధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి,యెలసాని కృష్ణమూర్తి,కందాడి యాదగిరి,మల్లారెడ్డి, రాంబాబు,చంద్రమౌళి,సిద్ది రెడ్డి,పోచన్న తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ పోరాట అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ

# ఆశయాలను సాధిస్తాం

## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 8 (మన సాక్షి గొంతుక )విద్యుత్ పోరాటంలో పోలీసుల లాఠీ దెబ్బలకు అమరుడైన కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ ఆశయాలు సాధించేందుకు నేటి యువతీ యువకులు ముందుండి పని చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో విద్యుత్తు పోరాట అమరవీరుడు కాల్పుల్లో అశువులు బాసిన కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి సభ నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని పోరాటంలో తుపాకి తూటాలకు నేలకొరిగిన యువకిశోరం రామకృష్ణని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణ బద్దులు కావాలని ఆయన చూపిన పోరాట తెగువ ఎన్నటికీ ఈ సమాజం మరిచిపోదని ఆయన ఆశయ సాధనకు ముందుకు కదలానని అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు కొమ్ము నాగేశ్వరరావు నెరుసుల వెంకటేష్ పి ముత్తయ్య వెంకన్న రాము స్వాతిముత్యం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు




## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల

# ప్రధానోత్సవం

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట: మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు.14 మందికి అవార్డుల ప్రదానోత్సవం చేశారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య,ఎంపిడివో అరవింద్ చౌదరి మాట్లాడుతూ అందరికి ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమం లో వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలం వేణు,గోపాల్ రెడ్డి,కీర్తి రమేష్, జిల్లా విద్యాశాఖ కార్యాయ అధికారులు రామరాజు,తోట రాజు,వివిధ సంఘాల ప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బచ్చోడు తండా పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి.



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 08 (మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం, మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ ఖమ్మం జిల్లా డిపిఓ ఆశలతకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వివాదాలు సృష్టిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న పంచాయతీ కార్యదర్శిని విధుల నుండి తొలగించి తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని, బచ్చోడు తండా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన కాలంలో జరిగిన అవకతవకలపై ప్రత్యేక విచారణ జరిపి నిజాలను వెలికితీసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో విద్యాసాగర్ విధి నిర్వహణలో పలు కీలక వివాదాల్లో ఇరుక్కుపోయాడని, ప్రజలు ఆరోపిస్తున్న విధంగా వీధులలో సమయపాలన పాటించకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా ఆగ్రహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిపిఓ ఆశలత మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిపై వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన నాయకులు ధరవాత్ వెంకన్న నాయక్ పాల్గొన్నారు.

# ఏ ఈ స్పందించడం లేదని పెట్రోల్ బాటిల్ తో నిరసన



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల: మంచాల మండలం విద్యుత్ కేంద్రంలో జాపాలకు చెందిన మాజీ ఉపసర్పంచ్ మల్లప్ప తన పొలంలో విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా స్తంభాలను పాతారని, గత మూడు రోజుల క్రితం మంచాల విద్యుత్ ఏఈ బాజీ సింగ్ కి ఫిర్యాదు చేశారు. మూడు రోజులుగా ఏ ఈ స్పందించట్లేదని సబ్ స్టేషన్లో నిరసనకు దిగారు.స్తంభాలను తొలగించకపోతే పెట్రోల్ బాటిల్ తో నిరసన వ్యక్తం ఏ.ఈ ప్రైవేట్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తన పొలంలో స్తంభాలు పాతాడని ఆరోపిస్తున్నాడు. పోలీసుల రాకతో సమస్య తాత్కాలికంగా సర్దుమనిగింది. మంగళవారం తీసివేస్తానని ఏ.ఈ బాజీ సింగ్ అన్నారు.

# అక్షరాస్యత దినోత్సవ ర్యాలీ



మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:సెప్టెంబర్ 8 ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా నర్మెట్ట మండలం మాన్ సింగ్ తండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు కలిసి గ్రామం లో అక్షరాస్యత అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారి జిల్లా అగ్రభాగాన ఉండేలా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పగిడి పల్లి దామోదర్,ఉపాధ్యాయులు రావుల రామ్మోహన్ రెడ్డి,అంగన్ వాడీ టీచర్ లక్ష్మీ,విద్యార్థులు,గ్రామ ప్రజలు శ్రీనివాస్, రాములు, బల్లు, జ్యోతి,శేఖర్,పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం9
సెప్టెంబర్ 2025

## సిరి గద్దె రాజమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 8 (మన సాక్షి గొంతుక )మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామ మాజీ ఉప సర్పంచ్ సిరి గద్దె ఉపేందర్ మాతృమూర్తి అయినా సిరి గద్దె రాజమ్మ ఇటీవల మృతి చెందడంతో సోమవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్ మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్ సీనియర్ జర్నలిస్ట్ పప్పుల శ్రీనివాసరావు రాజమ్మ చిత్రపటానికి నివాళు లర్పించి మీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు



## పిసిసి అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలసి శాలువతో ఘనంగా సన్మానించి పూల బొకే ను అందించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యాచారం మండలం మాజీ ఎంపీపి రాచర్ల వెంకటేస్వర్లు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ లో చేరిక



సెప్టెంబర్ 8 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జింకల నరసయ్య,ఆత్మకూర్ తాజా మాజీ జడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్త సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంటపల్లి సూరయ్య తదితరులు పాల్గొన్నారు,

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



సెప్టెంబర్ 8 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అనారోగ్యం తో మృతి చెందినటువంటి మక్తల ఐలమ్మ కుటుంబాన్ని మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్,పాల సంగం చైర్మన్ కడకంచి బీరయ్య,గౌడ సంఘం అధ్యక్షులు మక్తాల నరసయ్య బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు ఇంద్రాల సాయికుమార్, ఎర్ర సంపత్ రెడ్డి,ఎల్లబోయిన గోపాల్,కోల గణేష్,కోల రమేష్,జక్కు సంపత్ రెడ్డి,ఏనొత్తుల ఆనందు,ఎల్లబోయిన హరీష్ తదితరులు పాల్గొన్నారు,

## బూర నరసయ్య కు శుభాకాంక్షలు తెలిపిన నాతి బిక్షపతి గౌడ్



సెప్టెంబర్ 8 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయిన నాతి బిక్షపతి గౌడ్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాజీ పార్లమెంటు సభ్యుడు,డాక్టర్:బూర నర్సయ్య గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఇంకా జీవితంలో ఉన్నత పదవులు స్వీకరించి బిజెపి పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలని అన్నారు,



## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

(మన సాక్షి గొంతుక/ప్రతినిధి మహమ్మదాబాద్ సెప్టెంబర్ 08):మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండలానికి చెందిన మహమ్మదాబాద్ 1వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు విట్టల్, కంచన్పల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు యశోద జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై ప్రత్యేక గౌరవం పొందారు.జిల్లా కలెక్టర్, డీఈఓ స్వయంగా ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, మేమెంటోలు అందజేస్తూ వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల విద్యా సేవలను కొనియాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారి పాత్ర అమూల్యమని అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంఈఓ రాజు నాయక్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు బి. భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ గౌడ్, టి యు ఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రంగ్యా నాయక్, సాయిలు, సుకన్య, అనురాధ, సునీత తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.సన్మానం పొందిన ఉపాధ్యాయులు ఈ గుర్తింపు తమకు గౌరవంతో పాటు బాధ్యతను కూడా పెంచిందని, ఇకముందు మరింత ఉత్సాహంతో విద్యా సేవలు అందిస్తామని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం




మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా, మందమర్రిఅంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పునస్కరించుకొని మందమరిలోని మోడల్ స్కూల్లో అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ పెద్దన్న అధ్యక్షత వహించగా అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తం నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన మరియు ముగ్గుల పోటీలను మరియు మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథి అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ దేశంలో మహిళల అక్షరాస్యత తక్కువగా ఉన్నందున మహిళలంతా తప్పకుండా ఉల్లాస్ లో చేరి చదువుకోవాలని, టాస్ ద్వారా ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ పరీక్షలు పాసు కావచ్చునని చదువుకోడానికి వయస్సుతో సంబంధం లేదని తెలియజేశారు. రాష్ట్రంలో ఉల్లాస్ నమోదులో మంచిర్యాల జిల్లా ప్రథమ స్థాయిలో ఉన్నది అని తెలియజేశారు.అనంతరము బహుమతి పొందిన విజేతలకు లైన్స్ క్లబ్ ఆఫ్ మందమరి బహుమతులు ప్రధానం చేసింది. ఈ కార్యక్రమంలో మందమరి మండల ఎంపీడీవో రాజేశ్వర్, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ శ్రీనివాస్, డి ఆర్ పి లు బండ శాంకరి కొండు జనార్ధన్ సుమన్, ప్రోగ్రాం కన్వీనర్ రజని, ఏపీఎం చంద్రశేఖర్, ఐ కె పి ప్రెసిడెంట్ అనిత న్యాయ నిర్ణేతలు సుధా, వరలక్ష్మి, శ్వేత ఉపాధ్యాయులు,సెర్ప్ మహిళలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 42, ఇతర శాఖలు %-% 22, మొత్తం 64 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## “మాల మహానాడు” నేతల ముందస్తు అరెస్టు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 08 (మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం, ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలనే పిలుపుని మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పిలుపు ప్రకంపనలు రేపుతుండగా, తిరుమలాయపాలెం మండల మాల మహానాడు నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టైన వారిలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మండల అధ్యక్షులు పప్పుల ప్రసాద్, యూనిట్ ఆఫ్ మాల మండల అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ, నాయకుడు పప్పుల శ్రీనివాసరావు ఉన్నారు. వీరిని తిరుమలాయపాలెం పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లాల్లోనూ కార్యకర్తలు ముట్టడి కార్యక్రమాలకు సిద్ధమవుతుండగా, తిరుమలాయపాలెం మండల నాయకులను ముందుగానే అరెస్టు చేయడం చర్చనీయాంశంగా మారింది. నేతలు తమ అరెస్టులు తమ డిమాండ్లను అణచివేయలేవని స్పష్టం చేస్తూ, ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన జరిగే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

## మహమ్మదాబాద్‌లో యూరియా కొరతపై రైతుల ధర్నా



(మన సాక్షి గొంతుక/ప్రతినిధి మహమ్మదాబాద్‌లిసెప్టెంబర్ 08)మహమ్మదాబాద్, సెప్టెంబర్ 8, 2025: యూరియా ఎరువు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహమ్మదాబాద్ మండల రైతులు సోమవారం తెల్లవారుజామున మహబూబ్‌నగర్%-%చించోలి జాతీయ రహదారి (%చీఎ%-167)పై ధర్నా చేపట్టారు. ఉదయం 7:30 గంటల నుంచి రైతులు రహదారిని అడ్డుకుని, యూరియా కొరతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తమ సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.‘పంటలు కీలక దశలో ఉండగా యూరియా దొరకడం లేదు. వెంటనే ఎరువు సరఫరా చేయాలి, అని రైతులు డిమాండ్ చేశారు. గతంలో నంచర్ల వద్ద జరిగిన నిరసనలకు స్పందన లేకపోవడంతో ఈ ధర్నా చేపట్టారు. ఈ నిరసనతో రహదారిపై రాకపోకలు స్తంభించాయి. పోలీసులు రైతులను సముదాయించి, యూరియా సరఫరాకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా తాత్కాలికంగా విరమించారు.అయితే, సమస్య త్వరగా పరిష్కరించకపోతే మరింత తీవ్రంగా నిరసనలు చేపడతామని రైతులు హెచ్చరించారు. ఈ సంఘటన ఎరువుల కొరత తీవ్రతను తెలియజేస్తోంది.



## బదిలీపై వెళుతున్న మేనేజర్ శ్రీనివాస్ ను

# సన్మానించిన నేతలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 08 సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)నేరెళ్ల గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో గత 3 సంవత్సరాలుగా కర్నేవార్ శ్రీనివాస్ మేనేజర్ గా విధులు నిర్వహించి రైతులకు మహిళా సంఘాలకు ఖాతాదారులకు అన్ని విధాలుగా సేవలందించారాని పలువురు నేతలు అభినందించారు.ఉద్యోగ బదిలీపై వెళుతున్నందుకు ఆయనను కాంగ్రెస్ నేతలు శాలువాతో సన్మానించారు.అనంతరం మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారులు రైతులు మహిళా సంఘాల సభ్యులు అందరు అన్ని విధాలుగా సహకరించారని చాలా ప్రశంస పత్రాలు రావటం సంతోషంగా ఉందని నేరెళ్ల గ్రామాన్ని ఎప్పటికి మరిచిపోలేనని ఇక్కడి ప్రజలందరి కృషి మరువలేని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసరపు బాలగౌడ్ ,మండల అధికార ప్రతినిధి న్యాయవాది జాజాల రమేష్ ,సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శేర్ల రాజేశం,మార్కెట్ కమిటి డైరెక్టర్ మెరుగు పరశురాం, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జుంజురు అశోక్,మాడిశెట్టి లక్ష్మణ్,పాల్గొన్నారు.

## పత్రిక విలేకరులపై అసత్య ఫిర్యాదులకు

## బీఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదు.

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8 (మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం, బచ్చోడు గ్రామానికి చెందిన హనుమంతరావు ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులపై చేసిన అసత్య ఫిర్యాదులకు బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న స్పష్టం చేశారు. రిపోర్టర్ లపై ఎంపిడిఓ, యస్ ఐ లకు ఇచ్చిన ఫిర్యాదు పూర్తిగా వ్యక్తిగతమని, దానిని పార్టీతో అన్వయించడం తగదని ఆయన హెచ్చరించారు. మా పార్టీ నాయకులు అక్కడికి వెళ్లింది వేరే పనిమీద మాత్రమే. మీడియా మిత్రులు అందరికీ మాకు సమానమే. ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు స్పష్టం చేశారు.

## ఆనంద్ గౌడ్ రాష్ట్ర ఓబీసీ

## మోర్చా అధ్యక్షుడిగా ఎన్నిక



షాద్‌నగర్, సెప్టెంబర్ 8 (మన సాక్షి గొంతుక):తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా ఆనంద్ గౌడ్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ప్రాంతంలో ఆనందం వ్యక్తమవుతోంది. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, పేదల పక్షపాతి నాయకుడిగా నిలుస్తూ, మోర్చా కార్యకలాపాలకు నిబద్ధతతో పనిచేస్తున్న ఆనంద్ గౌడ్ మళ్లీ అధ్యక్ష పదవికి ఎంపిక కావడం ఎంతో శుభపరిణామమని కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ %-% “ఆనంద్ గౌడ్ ఎప్పటికప్పుడు కార్యకర్తలకు అండగా నిలుస్తూ, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వం ప్రదర్శిస్తున్నారు. పార్టీని మరింత బలపరచడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. మరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం బీజేపీ బలాన్ని మరింతగా పెంచుతుందని నమ్మకం” అని తెలిపారు.ఆనంద్ గౌడ్‌కు మరోమారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు



## రైతుల ప్రయోజనాల కోసమే

## మార్కెట్ కమిటీ లు పని చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్టు:రైతుల ప్రయోజనాల కోసమే కమిటీలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చొరవ తీసుకోవాలని, సోమవారం రైతు సంక్షేమ కమిషన్ సభ్యులతో కలిసి బాట సింగారం పండ్ల మార్కెట్ ను సందర్శించి, సమీక్ష నిర్వహించి, బత్తాయి రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ శ్రీ ముదిరెడ్డి కోదండరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పని చేస్తుందని చెప్పారు.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కెట్ కమిటీలు చొరవ చూపాలని సూచించారు.సమావేశం అనంతరం బత్తాయి మార్కెట్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు సునీల్ రెడ్డి(భూమి సునీల్ ), గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ సిహెచ్,బాస్కర చారి,సభ్యులు అంజయ్ ,బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,లక్ష్మి,మచ్చేందర్ రెడ్డి,నర్సింహ,గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం , మార్కెట్ డిడి ప్రసాద్ రావు,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్,శ్రీనివాస్ తో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ

# హాస్పిటల్ ఏర్పాటు చేయాలి



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బి. ఎం.ఎస్) కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య గోదావరిఖని సెప్టెంబర్ 7 సింగరేణి సంస్థ ఏర్పాటు చేసే. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం కోల్ గ్రీన్ సిటీ వరంగల్ నగరంలో ఏర్పాటు చేయాలని బి ఎం ఎస్. అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య సింగరేణి యాజమాన్యాన్ని కోరారు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక కార్మిక సంఘ్ బిఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం గోదావరిఖని పట్టణంలోని కేంద్ర కార్యాలయంలో జరిగింది ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య పాల్గొని మాట్లాడారు భవిష్యత్తులో కార్మికుల ఆయురారోగ్యాలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం కోసం సింగరేణి సి అండ్ ఎం డి కి మంచి ఆలోచన రావడం పట్ల సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కి ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు సింగరేణి కార్మికుల మెరుగైన వైద్యం కొరకు నిరంతరం అవిశ్రాంతమైన పోరాటం చేస్తూ కార్మికుల వైద్యం సంక్షేమం పరిశ్రమ ప్రగతికి ముందుంటున్న సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ మాత్రమేనని అన్నారు గత 5 సంవత్సరాలుగా బొగ్గు గని, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం కోసం బి ఎం ఎస్. జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తున్న విషయం కార్మికులకు తెలుసునని యూనియన్ నిరంతర కృషి ఫలితంగా కోల్ ఇండియా రాంచీలో, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం స్వయంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి భూమి పూజ నిర్వహించి నిర్మాణం చేపట్టారన్నారు సింగరేణి కార్మికుల ఆరోగ్యం, మెరుగైన వైద్యం అందించుటకు సింగరేణి సంస్థలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బి.ఎం.ఎస్ చేసిన పోరాట ఫలితమే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు చర్యలు. తీసుకుంటున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ బొగ్గు విస్తరణ 6 జిల్లాలలో విస్తరించి ఉన్న నేపథ్యంలో కోల్ బెల్ట్ ప్రాంతం నుండి మెరుగైన వైద్యం కొరకు కార్మికులను హైదరాబాద్కు తరలించడానికి 6 నుండి 7గంటలు పడుతుందని సమయాభావం వలన అనేక మంది కార్మికులు మార్గమధ్యంలోనే ప్రాణాలు వదిలారని గని ప్రమాదాలు, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, పెరాలసిస్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని మెరుగైన వైద్యం అందుబాటులో ఉండుటకు అనువైన నగరం వరంగల్ హనుమకొండ, భౌగోళికంగా భూపాలపల్లి, రామగుండం, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, కొత్తగూడెం వంటి ప్రధాన మైనింగ్ ప్రాంతాలకు అనుకూలంగా ఉంటుందని కార్మికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు బి ఎం ఎస్ ఆర్ జీ.వన్ ఉపాధ్యక్షులు,కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బి ఎం ఎస్, అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి ఆకుల హరీశ్ సెంట్రల్ ట్రెజరర్, వడ్డేపల్లి కుమారస్వామి, ఆర్జి 2 ఏరియా ఉపాధ్యక్షులు, మేద రామమూర్తి జాయింట్ సెక్రెటరీ, ఎల్లావుల కోటయ్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ, తాట్ల లక్ష్మయ్య పిట్ కార్యదర్శి, నీలం శ్రీనివాస్ సహాయ కార్యదర్శి, దొంతుల కుమారస్వామి సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## వికలాంగులు , చేయూత పింఛన్దారుల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి ...”






తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 08 మన సాక్షి గొంతుక :-పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈరోజు వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముట్టడి జరిగింది.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఇన్చార్జి కందగట్ల విజయ్ మాదిగ , ఖమ్మం జిల్లా ఎమ్మెస్పీ అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, లు వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన కార్యచరణలో భాగంగా ఈరోజు కలెక్టరేట్ ముట్టడి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే వేలాది మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి గారు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు లేనిపక్షంలో ఈనెల 12న ఎమ్మార్వో కార్యాలయలను దిగ్బంధం చేస్తామని ఈనెల 20వ తారీఖున ఎల్బీనగర్ నుండి మొదలుకుంటే కోదాడ వరకు ఉన్న జాతీయ రహదారిని దిగ్బంధం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు మరియు పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా కోట్లు వేయరని హెచ్చరించారు ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇంకా ముఖ్యమంత్రి పండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు ... అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ... వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి, విహెచ్పిఎస్ జిల్లా ఇన్చార్జ్, బొజ్జ జీవరత్నం, వి హెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు, అజ్మీర భారతి నాయక్ విహెచ్పిఎస్ మహిళా అధ్యక్షురాలు జిల్లా, రేళ్ళ పుల్లమ్మ, చెరుకుపల్లి శ్రీను విహెచ్పిఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు, గుడిబండ్ల సురేష్ విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,వేముల ఉపేందర్ విహెచ్పిఎస్ గౌరవ సలహాదారులు, భూలక్ష్మి ఖమ్మం టౌన్ అధ్యక్షులు, సయ్యద్ సైదాబీ విహెచ్పిఎస్ జిల్లా నాయకులు, ఇనప ఉపేందర్ జిల్లా ఉపాధ్యక్షులు, కారుమంచి వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి, తోడేటి మల్లికార్జున్ కూసుమంచి మండల అధ్యక్షులు, కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా నాయకులు, గుంజులూరి రాంబాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు, ఇరుగు ఉపేందర్ జిల్లా కార్యదర్శి, సాయి విహెచ్పిఎస్ రంగనాథ్ పాలెం మండలం, జల్లి రవి, విహెచ్పిఎస్ కొనిజర్ల మండల అధ్యక్షులు బానోతు సైదులు,ఎమ్మెస్ పి ఎమ్మార్పీఎస్ జిల్లా రాష్ట్ర నాయకత్వం కందికట్ల విజయ్ మాదిగ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తూ రు గంటి అంజయ్య మాదిగ ఎమ్మెస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కూచిపూడి సత్యం మాదిగ ఖమ్మం నగర ఇంచార్జ్ పగిడి కత్తుల ఈ దయ, తూరుగంటి రాము, బాకీ శ్రీను, గాజుల నరసింహారావు, కోళ్ల సురేష్ మంద గోపాలరావు, గోవింద సురేష్, నాగభూషణం, ముత్తారావు, ఎనుక ఎల్ బద్రం, పడిశాల నాగేశ్వరరావు, మాదాసు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి
గొంతుక

మంగళవారం9
సెప్టెంబర్ 2025

# సరిపడా యూరియా మాత్రమే వాడాలి



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మరియు మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస చింతకాని మండలంలోని చింతకాని మరియు నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలను తనిఖీ చేయడం జరిగింది.గోదాములో ఉన్న ఎరువులు స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు స్టాక్ బోర్డులు మరియు పీవోష్ మిషన్ లో ఉన్న స్టాకును పరిశీలించడం జరిగింది.అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని తెలిపినారు రైతులు ప్రస్తుతం పంటలకు సరిపడా మోతాదు మాత్రమే యూరియా వాడుకోవాలని అలాగే యూరియా దొరకదని అపోహాలో పెంచుకొని ఉపయోగించకుండా ఇళ్లల్లో దాచిపెట్టుకో రాదని సూచించారు దీని వలన ప్రస్తుతం అవసరం ఉన్న రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు అవసరానికి మించి యూరియా కట్టలను తీసుకొని ఇళ్లలో నిలువ పెట్టరాదని కోరారు.సరిపడా యూరియా వస్తుందని తెలిపారు మరియు నానో యూరియా వలన కలుగు ఉపయోగాల గురించి రైతులకు వివరించడం జరిగింది.



# యూరియా పంపిణీ సాఫీగా జరగాలి.

అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన ఆర్డీవో జయచంద్ర రెడ్డి

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 8 చేగుంట మండలంలో రైతులు యూరియా కోసం తరచూ ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సోమవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తో కలిసి స్థానికతహసిల్దార్ కార్యాలయంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు యూరియా సాఫీగా పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ జయచంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ చేగుంట మండలానికి పంపిణీ చేయవలసిన యూరియాలో ఇప్పటికే 400 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా పంపిణీ చేయడం జరిగిందని ఇక్కడి రైతులకు సరిపోనందున అదనంగా సరఫరా చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, యూరియా పంపిణీ కార్యక్రమం చేగుంటలో సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ లకు ఆర్డిఓ జయచంద్రారెడ్డి సూచించారు. ఇట్టి కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, వ్యవసాయ అధికారి హరిప్రసాద్,ఎస్సై చేతన్ కుమార్ రెడ్డి,ఆర్ ఐ జై భారత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులుపాల్గొన్నారు



# విద్యుత్ షాక్ కు గురై బర్రె మృతి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని సింగారం గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం తో సింగారం గ్రామంలో కరంటు షాక్ కు గురై చనిపోయిన బర్రె. కుటుంబానికి లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు అధికారుల నిర్లక్ష్యం వల్ల ట్రాన్స్ పార్మర్ లు కిందికి ఉండటం దానికి కంచె ఏర్పాటు చేయకపోవడం సింగారం లో రోడ్ పక్కనే ఉన్నా ట్రాన్స్ పార్మర్ కు కంచె ఏర్పాటు చేయక పోవడం వల్లనే సోమవారం పుణ్యమూర్తి రాములు బర్లను మెపడానికి తీసుక పోతున్న సందర్భంలో బర్రె మేత మేసుకుంటూ కరంటు షాక్ తగిలి, లక్ష రూపాయల విలువ చేసే బర్రె మృతి చెందింది. ఇలాంటి ఘటనలు గతంలో చాలా గ్రామా లల్లో పశువులు మూగజీవాలు చనిపోయిన, ప్రభుత్వం నుండి ఎలాంటి మార్పు లేదు. అనేక గ్రామాలల్లో ప్రమాద కారంగా వున్నా ట్రాన్స్ పార్మర్ లకు కంచెలు వేయాలి. రైతు పుణ్య మూర్తి రాములు కు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని, కోరారు.

# హార్థిక శుభాకాంక్షలు తెలిపిన సారా కుమార్ గౌడ్





హైదరాబాద్, సెప్టెంబర్ 8(మన సాక్షి గొంతుక)భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా కుండే గణేష్,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా టీ.వీరేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు వారిని ఘనంగా అభినందించారు.సమాజం అభ్యున్నతి కోసం, యువతలో జాతీయవాద భావజాలాన్ని మరింత బలపరిచేందుకు నూతన పదవిలో కృషి చేయాలని ఆశాభావం వ్యక్తమైంది.ఈ సందర్భంగా సారా కుమార్ గౌడ్ వీరికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర యువ మోర్చా అభివృద్ధి పథంలో మరింత బలంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



## మల్లు నందిని విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన చేబ్రోలు దంపతులు.



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ ప్రజాభవన్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కని బోనకల్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ మర్యాదపూర్వకంగా కలిశారు. రావినూతల గ్రామం పలు సమస్యలపై నందిని విక్రమార్కతో చర్చించారు.నందిని విక్రమార్క కలిసిన వారిలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు,మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు, క్లస్టర్ ఇంచార్జీలు పిల్లలమర్రి నాగేశ్వరరావు,యర్రంశెట్టి సుబ్బారావు,యువజన కాంగ్రెస్ నాయకులు భూక్య భద్రు నాయక్, నిమ్మ తోట జనప్రియ కుమార్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను తెలంగాణ రాష్ట్ర రైతు అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 8చేగుంట మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను తెలంగాణ రాష్ట్ర రైతు అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు పరిశీలించారు, చేగుంట మండలంలోని చిట్టోజి పల్లి గ్రామంలో మొగుళ్ళ కుంట ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ఇచ్చిన వాగ్దానాలన్నింటిలో వైఫల్యమైందని, ఇచ్చిన హామీలలో ఏది సరిగా నెరవేర్చడం లేదని ఆయన మండిపడ్డారు, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని వ్యవసాయానికి ఎలా దూరం చేయాలనే ఉద్దేశంతో రైతులకు యూరియా కొరత సృష్టిస్తుందని, ఆయన అన్నారు. దేశంలో 350 లక్షల టన్నుల యూరియా అవసరముంటే 71 లక్ష టన్నుల యూరియా దిగుమతి చేసుకోవాల్సి ఉండగా 60 లక్షల టన్నుల యూరియా మాత్రమే తెప్పించుకోవడం జరిగిందని దిగుమతి తగ్గించడంతోపాటు యూరియా ఉత్పత్తి కూడా తగ్గించడం వలన రైతులకు యూరియా కొడితే ఏర్పడి ఆందోళన కార్యక్రమాలు చేపట్టే వరకు వచ్చిందని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు, రైతులకు యూరియా కొత్త సృష్టించిన కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుదర్శన్ రావు తో పాటు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది లక్ష్మీనరసయ్య, చేగుంట మండల అధ్యక్షుడు కాశబోయిన భాస్కర్, కార్యదర్శి అయిత దివాకర్, టౌన్ ప్రెసిడెంట్ సిరిగోజి రమేష్, వైస్ ప్రెసిడెంట్ సిరిగోజి సత్యనారాయణ, నల్ల పోచయ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన మధిర ప్రెస్ క్లబ్ కమిటీ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కమిటీ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డిపిఆర్ఓ ఎస్ ఏ గౌస్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల పలు సమస్యలపై డిపిఆర్ఓ తో చర్చించారు. ప్రధాన ఛానల్లో ప్రధాన పత్రికల వివరాలు పై వివరణ కోరారు.డి పి ఆర్ ఓ ని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి అర్జున్,ఉప కోశాధికారి శ్రీధర్,సహాయ కార్యదర్శిలు వాసు, బాణాల శంకరాచారి,మరియు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వృద్ధులు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు గీత కార్మికులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన మాట నిలబెట్టుకొని రేవంత్ రెడ్డి, వికలాంగుల ఆవేదన వల్ల సమస్యలు స్పష్టం చేశారు. వికలాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, మంచాల మండలం వికలాంగుల సంఘం నాయకులు అశ్వాల బాల్ రాజ్ ,మంచాల మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు చీర దానయ్య, మంచాల గ్రామ వికలాంగుల సంఘం అధ్యక్షులు కాళ్ల మల్లయ్య ,%ాు% న్యూస్ రిపోర్టర్ తీన్మార్ మల్లన్న టీం కడారి లింగం మహేష్, యువజన సంఘాల నాయకుడు మొగిలి మహేశ్, రజక మెరుగు బిక్షపతి ,పెన్షన్ దారులు ఏర్పుల భాషయ్య ,జంగాల యాదయ్య, బైండ్ల శ్రీరాములు, ఏర్పుల గాలయ్య, అన్నంగారి గాలయ్య, ఏర్పుల నరసింహ, రావుల యాదమ్మ ,రావుల పార్వతమ్మ ,మాచర్ల సుగుణమ్మ, సత్తారి, నరసింహారెడ్డి, ఏరుకొండ పోచమ్మ, గురిగే నరసింహ, భాగ్యమ్మ, మొగిలి భాగ్యమ్మ,ఏర్పుల జంగయ్య, రావుల కలమ్మ, రావుల చంద్రమ్మ, ఏర్పుల రంగయ్య ,రావుల నరసింహ, రావుల జంగయ్య, రావుల వినోద్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించిన శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్



హైదరాబాద్, సెప్టెంబర్ 8(మన సాక్షి గొంతుకరాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శాశ్వత నీటి అవసరాలను తీర్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో కోకాపేట్ వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్‌చేంజ్ను ప్రారంభించి, గోదావరి జలాల ఫేజ్%-%2, ఫేజ్%-%3 పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ భవిష్యత్‌లో వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రాజెక్టులుగా గోదావరి జలాలను వినియోగించే పనులను చేపట్టాం. ఎల్లంపల్లి నుండి 20 టీఎంసీల నీటిని ఈ పథకం ద్వారా నగరానికి తేవాలని నిర్ణయించాం. ఇందులో 16 టీఎంసీలు తాగునీటి అవసరాలకు, 4 టీఎంసీలు మూసీ నది ప్రక్షాళనకు వినియోగించబడతాయి" అని తెలిపారు.అలాగే, "మంజీరా, కృష్ణా, గోదావరి %-% ఏ నీళ్లైనా హైదరాబాద్‌కు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌కే చెందింది" అని ముఖ్యమంత్రి గర్వంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన వారిలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ముందుండడం విశేషం.

# ఉప ముఖ్యమంత్రి సమక్షంలో భారీ చేరకలు

## కాంగ్రెస్ లో చేరిన 70 కుటుంబాలు




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ఎదురులేని శక్తిగా కాంగ్రెస్ మారుతోంది.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా సోమవారం నాడు గాంధీ భవన్ లో ఉప ముఖ్యమంత్రి సమక్షంలో టీఆర్ఎస్ కు చెందిన 70 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరాయి.వీరందరికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, పైడిపల్లి కిషోర్ కుమార్,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,వడ్డే నారాయణరావు, బంధం శ్రీనివాసరావు,చేబ్రోలు వెంకటేశ్వర్లు,యర్రంశెట్టి సుబ్బారావు,పిల్లలమర్రి నాగేశ్వరరావు, బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.